# పత్రిక ప్రకటన

కర్నూలు, డిసెంబరు 01 :- ప్రజాదర్బారులో  వచ్చిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టరు సి.హెచ్.విజయమోహన్ అన్నారు.  సోమవారం సునయన ఆడిటోరియంలో ప్రతి సోమవారం జరుగు ప్రజాదర్బార్ వినతుల కార్యక్రమం జరిగింది.  ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సి.హెచ్.విజయమోహన్  మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు ప్రజావాణి ఆన్ లైన్ ను చూసుకొని అందులో వున్న వినతులను పరిష్కరించి సమాధానం ఇవ్వాలని అన్నారు.  ప్రస్తుతం వచ్చిన వినతులలో కర్నూలు చెందిన టి.దస్తగిరి రెడ్డి తన ఆదీనంలో వున్న పొలం హద్దులు నిర్ణయించి కొలతలను చెప్పాలని,  తుగ్గలి మండలం అంకాయపల్లి గ్రామానికి చెందిన  గుత్తిని చిన్న పెద్దన్న తనకు పట్టాదారు పాసుపుస్తకం  మంజూరు చేయాలని,  కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామానికి చెందిన  బి.అంజనమ్మ  టివి-9 కాలనీలో తనకు ఒక ఇల్లు ఇప్పించాలని,  ప్యాపిలి మండలం, కలుచర్ల గ్రామానికి చెందిన  పి.లక్ష్మీదేవమ్మ తన జీవనోపాధికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా  ఆర్థిక సహాయం అందించాలని,  కల్లూరు మండల కేంద్రానికి చెందిన ఇ. బేబిరాధ టివి-9 కాలనీలో ఇంటి కొరకు తనపేరును సిఫారసు చేయాలని,  గోనెగండ్ల మండలం, కున్నూరు గ్రామానికి చెందిన చిన్న లింగన్న భూ తగాదాను పరిష్కరించాలని,  ఉరుకుంద మండల కేంద్రానికి చెందిన వై.లక్ష్మన్న తన రేషన్ కార్డు నందు  కుటుంబ సభ్యుల ఫోటోలు లేవని తగు చర్యలు తీసుకోవాలని ప్రజాదర్బార్ లో  వినతులు సమర్పించారు.  ఈ కార్యక్రమంలో జెసి కన్నబాబు,  ఎజెసి రామస్వామి,  డిఆర్ఓ  గంగాధర గౌడు,  జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పౌర సంబంధాల అధికారి, కర్నూలు వారిచే జారీ  చేయబడినది**